# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 8 డిసెంబర్ 2023 8 పేజీలు


## నేర విచారణ మరింత సమర్ధవంతంగా ఉండాలి



2లో...



2లో...

## తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా

# శ్రీధర్‌బాబు

మంథని – ప్రభాతవార్త: ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఐదవ సారి ఎన్నికైన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖను కేటాయించారు. గురువారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో భాగంగా సీనియర్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ప్రతిష్టాత్మకమైన ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారు. కీలకమైన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖను శ్రీధర్‌బాబు కు కేటాయించడం పట్ల పలువూరు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పొన్నంను వరించిన

# మంత్రి పదవి



2 లో..

### నియోజకవర్గానికి మొదటి సారిగా చోటు దక్కడంతో హర్షం

### కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం

చిగురుమామిడి, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజక వర్గం ఏర్పడినప్పటి నుండి ఈ ప్రాంతం తరపున ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో ఒక్కరిని కూడా మంత్రి పదవి వరించలేదు. తాజాగా హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



- మూడు రోజుల నుండి వర్షాలు, మబ్బులు
- కోనుగోళ్లు నిలిపి వేసిన వైనం
- తడిసి ముద్దయిన ధాన్యం
- టార్పిన్ కవర్లు లేక రైతులు ఇబ్బందులు
- రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయాలని వేడుకోలు



# ఎక్కడ ధాన్యం అక్కడే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తుఫాన్ కారణంలో ధాన్యం కోనుగోళ్లు నిలిపి వేయడంతో ఖాళీ ప్రదేశాలల్లో కుప్పలు కుప్పలుగా ధాన్యం రాసులు ఉన్నాయి. జగిత్యాల జిల్లాలో సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేక పోవడంతో రైతులు వరి ధాన్యం ఎక్కువగా సాగు చేసినారు. వరి ధాన్యం కోతకు రాక కొందరు వరి పంటను కోసి రైసు మిల్లులకు, కొందరు ధాన్యం కోనుగోలు కేంద్రాలకు తెచ్చి విక్రయించారు.

2 లో..







# ఎక్కడ ధాన్యం అక్కడే

మొదటి పేజి తురువాయి..

అలస్యంగా పంట చేతికి వచ్చిన వారు ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయాలకై పోసి ఉంచినారు. గత మూడు రోజుల నుండి మబ్బులతో, వార్షాలు కురువడంతో ధాన్యం కేంద్రాలలో ఉన్న ధాన్యం తూకం వేయడం లేదు. దీంతో కేంద్రాలలో నే ధాన్యం కుప్పలు కుప్పలుగా ఉన్నాయి. కోన్ని ప్రాంతాలలో దాన్యం కుప్పల మీదా, టార్పిన్ కవర్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టార్పిన్ కవర్లు మార్కెట్‌లో ఎక్కువ డబ్బులు పెట్టి రైతులు కోనుగోలు చేసుకుంటున్నారు. కాగా కోన్ని కోనుగోలు కేంద్రాలలో దాన్యం తూకం వేయగా అకాల వర్షం, మబ్బులు రావడంతో తూకం వేసిన దాన్యం తడిసి ముద్ద అయింది. తేమ శాతం పెరుగడంతో రైసు మిళ్లల యజమానులు తీసుకోవడంలేదు. దీంతో వర్షాలు తగ్గు ముకం పట్టినాక దాన్యం ఆర పెట్టిన పిదపా దాన్యాన్ని తూకం వేసి తరలించనున్నారు. ఈ అకాల తూపార్ ప్రాభవం వల్ల వరి పోలాలు వర్షాలకు వరి పంట కిందకు వంగి పోయి దాన్యం కోంత వరకు నెల పాలైందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని అనేక మండలాల్లో వర్షానికి పోలంలో నిళ్లు నిలిచి వరి కోత మిషన్



పోలంలోకి లెళ్ల రాకుండా నీరు నిలిచింది పంట పోలాలలో. వరి పంట ఇంక కోన్ని రోజులు పంటను కోయారాకుండా, దాన్యాన్ని కోనుగోలు చేయరాకుండా ఉన్నదని పలువురు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఇంక కోన్ని రోజులు ఈలాగే పడుతుంటూ తడిసిన దాన్యం మొలుకలు వచ్చే ప్రమాదం ఉన్నదని పలువురు పెర్కొంటున్నారు. దాన్యం కేంద్రాలలో రైతులు ప్రతి రోజు చలికి వనుకుతున్నారు. జిల్లాలోని 18 మండలాల్లోని పలు గ్రామాలలో దాన్యం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొన్ని కేంద్రాలలో హమాలీలు లేక దాన్యం తూకం వేయడంలేదు. కొనుగోల్లు అలస్యం కావడంతో దాన్యం కొనుగోలు కేంద్రాలలో కుప్పలు కుప్పలుగా దాన్యం పోసి ఉన్నది. తూకం వేసిన దాన్యాన్ని వర్షానికి తడువడంతో అదాన్యాన్ని కోలుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తునారు. ఇప్పటికైన అధికారులు సప్పందించి వర్షాలకు తడిసిన దాన్యాన్ని కోనుగోలు చేయాలని, వర్షాలు తగ్గిన వెంటనే కోనుగోలు కేంద్రాలలో ఉన్న మౌలిక సమస్యలు, గుర్తించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి, దాన్యన్ని వెంటనే తూకం తేసి తరలించాలని రైతులు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా శ్రీధర్‌బాబు



మొదటి పేజి తురువాయి..

ఇదిలా ఉండగా కరీంనగర్ జిల్లా నుండి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం దక్కుతోందని వార్త పత్రిక ముందే తెలిపిన విషయం తెలిసిందే.

– శ్రీధర్‌బాబు ప్రస్థానం

1969లో కాటారం మండలం ధన్వాడలో జననం

తల్లిదండ్రులు : దుద్దిళ్ల శ్రీపాదరావు, జయమ్మ

భార్యపిల్లలు : శైలజా రామయ్యార్ (సీనియర్ ఐఏఎస్) ఇద్దరు పిల ్లలు

చదువు : న్యాయవాద విద ్యలో ఉత్తీర్ణత ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాది

రాజకీయ అరంగేట్రం : తండి దివంగత సీ ్వకర్ శ్రీపాదరావు హత్య అనంతరం రాజకీయ ప్రవేశం

ఎమ్మెల్యేగా : 1999 తొలిసారిగా మంథని ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. వరుసగా 2004, 2009, 2018, 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.

పదవులు : 2004-06 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు 2004-08 వరకు ప్రభుత్వ విప్, 2009-14 వరకు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి, 2014లో తెలంగాణ ఉద్యమ సమయంలో మంథనిలో ఓటమి 2018లో తిరిగి మంథని ఎమ్మెల్యేగా విజయం, 2023లో 5వ సారి మంథని ఎమ్మెల్యేగా ఎన్నిక మళ్లీ మంత్రి పదవి, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటి చైర్మన్‌గా శ్రీధర్‌బాబు వ్యవహరించారు.

## పొన్నంను వరించిన మంత్రి పదవి

మొదటి పేజి తురువాయి..



1987, 1988 మధ్య కాలంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, విద్యార్థి ఉద్యమకారుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన పొన్నం ప్రభాకర్, 1989, 1991 మధ్య కాలంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా, 1991, 1998 లో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్ష పదవిని కూడా చేపట్టారు. ఇక 2022 డిసెంబర్ 10న తెలంగాణ ప్రదేశ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్‌గా 2023 ఆగస్ట్ 30న నిమమితులయ్యారు. 2009 నుండి 2014 వరకు భారత జాతీయ కాంగ్రెస్ తరపున కరీంనగర్ లోకసభ నియోజక వర్గం నుండి 15వ లోకసభకు పార్లమెంట్ సభ్యుడుగా ప్రాతినిథ్యం వహించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నుండి పోటీ చేసిన పొన్నం ఓడిపోయారు. ప్రస్తుత ఎన్నికల్లో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్‌కుమార్‌పై 19344 ఓట్ల భారీ మెజారిటీతో పొన్నం ప్రభాకర్ గెలుపొందారు. మొదటి నుండి ప్రజాసేవకై నిరంతరం ప్రజల్లో ఉండే ప్రజా నాయకులు పొన్నం ప్రభాకర్ తమ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఈ ప్రాంతానికి మంత్రి పదవిని కూడా తీసుకురావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగలేదని, పొన్నం రాకతో ప్రజల్లో నూతన ఉత్తేజం నిండిందని అంటున్నారు.

# నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

### నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నేర విచారణ సమర్థవంతంగా ఉంటే కేసులు త్వరగా పరిష్కారం అవుతాయని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ స్టేషన్ల పనితీరుపై, నమోదైన కేసులపై సమీక్ష సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ మరింత ధృడ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పీలు, సిఐలు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్‌లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్సైలకు కేసుల దర్యాప్తుకు సంబంధించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషిచేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తిచేసి చార్జీషీట్ దాఖలు చేయాలని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు.( పాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారీచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందుతులపై లేదా తప్పించుకొని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన గంజాయి, మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట, గుడుంబా, పిడిఎస్ రైస్, వాటిపై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్టు చేయాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభాకర్‌రావు, భీమ్‌రావు, డిఎస్పీ రంగారెడ్డి, ఎస్బీ, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్‌లు నాగేశ్వర్‌రావు, రాజారెడ్డి పాల్గొన్నారు.

## గోరంటాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడాన్ని హర్షిస్తూ గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో గురువారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి అధ్యక్షతన టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ప్రమాణస్వీకారం రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీ పథకాలపై సంతకం చేశారన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుతో తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు. గ్రామశాఖ అధ్యక్షులు అంజాగౌడ్, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, శ్రీనుగౌడ్, నాగరాజు, సాయి, అనిల్‌గౌడ్, అస్లాం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త





తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎనుమల రేవంత్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో సంబు రాలు నిర్వహిం చుకున్నారు. స్థానిక డైమండ్ రెస్టారెంట్ నుండి ఫిల్టర్‌బెడ్ వరకు టపా సులు కాల్చుతూ, నృత్యాలు చేస్తూ టపానులు కాలుస్తూ, రంగులు చల్లుకుంటూ, మిఠా యిలు పంచుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోరుట్లలో జువ్వాడి నర్సింగరావు ఓటమి నిరాస కలిగించిందని, కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రావ డం సంతోషంగా ఉం దన్నారు. రాబో యే రోజుల్లో కోరుట్లలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుని ముఖ్య మంత్రి రేవం త్‌రెడ్డి సహకారంతో నర్సిం గరావు కోరుట్ల నియోజకవర్గ అబి వృద్ధికి, సమస్యల పరిష్కరిం చడానికి అందుబాటులో ఉం టారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, అమరేందర్, వెంకటస్వామి, దశరథ్‌లతో పాటూ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబుకు మంత్రి పదవీ పట్ల హర్షం

**- బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి**

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని ఎమ్మెల్యేగా 5 సార్లు విజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం హైదరా బాద్‌లో ఆర్థిక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ముత్తారం మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాలకు మేలు జరిగేలా మేనిఫెస్టో రూపొం దించి, కాంగ్రెస్ అధిక స్థానాలు సాధిం చడంలో కీలక పాత్ర పోషించిన శ్రీధర్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో కీలక మంత్రిత్వ శాఖ ఆర్థిక శాఖ మంత్రిగా శ్రీధర్‌బాబుకు అవకాశం కల్పించడం పట్ల ముత్తారం మండల ప్రజల పక్షాన సిఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీధర్‌బాబుకు మంత్రి పదవి దక్కడంతో రామగిరి లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

రామగిరి-ప్రభాతవార్త



ప్రగతి భవన్ గోడలు బద్దలు కొట్టి ప్రజా భవన్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి,ఆర్థికశాఖ మంత్రిగా దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా రామగిరి మండలం లోని కాంగ్రెస్ నాయకులు సెంటినరీ కాలనీలో బాణసంచా కాల్చి మార్కెట్ కాంప్లెక్స్ లో స్వీట్లు పంపిణీ చేశారు.అలాగే రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా తెలంగాణను అమరవీరుల ఆశయ స్ఫూర్తితో నడిపించాలని వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న వేములవాడ కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలోని ఎల్‌బిస్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం తాము పడ్డ కష్టం నేటితో సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని కోరుకున్నారు. అనంతరం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్‌లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, డిసిసి సెక్రటరీ బీమ్‌రాజ్ కనకరాజ్, జిల్లా మహిళాసెక్రటరీ గడ్డం రేణుక, నాయకులు ఇటిక్యాల లింగయ్య, పరుశ రాం, మధు తదితరులున్నారు.

# కోరుట్ల వార్త



## సెల్ టవర్ నిర్మాణం ఆపాలంటూ మున్సిపల్ అధికారులకు వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లో గల వీర బ్రహ్మేంద్రస్వామి గుడి ఆవరణలో సెల్ టవర్ నిర్మాణం, అట్టి నిర్మాణం ఆపాలని కోరుతూ కాలనీ వాసులు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ టవర్ నిర్మాణంతో రేడియేషన్‌తో విరాట్‌నగర్, అయిలాపూర్‌రోడ్‌లోని చంటిపిల్లలు, గర్భిణీలు, బాలింతలతో పాటూ ప్రజలందరికీ అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. స్వలాభాలకు ఆశపడి స్వర్ణకార సంఘ కమిటీ ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్నారు. సెల్ టవర్ నిర్మాణం ఆపాలని కోరుతూ ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్, సబ్ ఇన్స్‌పెక్టర్, వార్డు కౌన్సిలర్లకు వినతి చేసినట్లు తెలిపారు.

## సెల్ టవర్ నిర్మాణం ఆపాలంటూ మున్సిపల్ అధికారులకు వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లో గల వీర బ్రహ్మేంద్రస్వామి గుడి ఆవరణలో సెల్ టవర్ నిర్మాణం, అట్టి నిర్మాణం ఆపాలని కోరుతూ కాలనీ వాసులు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ టవర్ నిర్మాణంతో రేడియేషన్‌తో విరాట్‌నగర్, అయిలాపూర్‌రోడ్‌లోని చంటిపిల్లలు, గర్భిణీలు, బాలింతలతో పాటూ ప్రజలందరికీ అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. స్వలాభాలకు ఆశపడి స్వర్ణకార సంఘ కమిటీ ప్రజలు ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్నారు. సెల్ టవర్ నిర్మాణం ఆపాలని కోరుతూ ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్, సబ్ ఇన్స్‌పెక్టర్, వార్డు కౌన్సిలర్లకు వినతి చేసినట్లు తెలిపారు.

## ఆరు గ్యారంటీ లపై సంతకం..... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం

మల్యాల, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలపై మొదటి సంతకం చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల ఎంపిటిసి రవళి భర్త వంశీధర్ అన్నారు. గురువారం విలేకరుల తో మాట్లాడుతూ.... తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ కి పట్టం కట్టిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు గురువారం జరిగిన రేవంత్ రెడ్డి సిఎం ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆరు గ్యారంటీలపై సంతకాలతో పాటు దివ్యాంగురాలైన రజనికి ఉద్యోగంపై సంతకం చేయడం యావత్తు తెలంగాణ దివ్యాంగులకు మనో ధైర్యాన్ని కల్పించిందని, మొట్టమొదటిసారిగా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షదాయకమని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంతో పాటు చొప్పదండి నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ప్రజలు ఆశించిన స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని వారు పేర్కొన్నారు.



# ప్రజలు చరిత్ర తిరగరాసారు.. ఆ ఇద్దరి నేతల పరస్పర ప్రతికారం తీరిపోయింది

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో.. శాశ్వత మిత్రులుగానీ, శాశ్వత శత్రువులు గానీ ఉండరు అన్న నానుడి ఉంది. అనేక సందర్భాలలో అది ఋజువైంది. అక్షరాల నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో ఆ ఇద్దరి నేతల తలరాతలను ప్రజలు చరిత్ర తిరగరాసారు. దీనితో ఆ నేతల పరస్పర ప్రతికారం తీరిపోయింది. ఇది సమకాలీన రాజకీయ చరిత్రకు నిలువెత్తు దర్పణం.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమనేత కేసిఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ఏకచక్రధిపాత్యంగా 10 సంవత్సరాలు పరిపాలించారు. ఆయన మంత్రివర్గంలోనే రెండోవ స్థానం సాధించిన ఈటల రాజేందర్ మొదట ఫ్లోర్ లీడర్‌గా, రాష్ట్ర ఆవిర్భావించాక ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి, రెండోవ సారి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా 8 సంవత్సరాలు మంత్రి వర్గంలో ఉండి, నా తమ్ముడు.. ఈటల నా కుడిభుజం అంటూ ప్రజావేదికలపై భుజం చరిచి పరిచయం చేసిన కేసిఆర్. నా అన్న, నా రాజకీయ గురువు అన్న తమ్ముడు రాజేందర్‌లకు ఎక్కడ అంతర్గాతంగా బెడిసికొట్టిందో..? ఏం జరిగిందో.. ఈ సమాజానికి తెలియదు.. ఆ ఇద్దరికి, ఆ భగవంతుడికే తెలుసు... అధికారం ఎప్పుడు ఒకరి చేతులోనే ఉండదు.. ఓడలు బండ్లు అవుతాయి.. బండ్లు ఓడలవుతాయి.. ఇది అక్షర సత్యం.. 2001వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమనేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కరీంనగర్ జిల్లా కమలాపూర్ బిడ్డ ఈటల రాజేందర్‌కు వీరి కలయిక ఆరోజు ఈ చరిత్ర లిఖించడానికే కావచ్చు.. ఆనాడు ఉద్యమంలో పాలలో నీళ్లలాగా కలిసిపోయిన ఈ ఇరువురు నేతలు రైతు ఎడ్లబండికి వలపట.. దాపటగా.. ఉద్యమాన్ని ఏకదాటిగా అహింస మార్గంలో ముందుకు తీసుకెళ్లారు. 2004 అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో హుజురాబాద్ ప్రాంతానికి ఏలాంటి పరిచయంలేని, అప్పటి కమలాపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను నిలిపి, ఆనాటి నుండి 2018వరకు ఆరుసార్లు ఎకదాటిగా అన్నదమ్ముళ ఉద్యమపోరాట ప్రతిమతో గెలుపొందుతూ వచ్చాడు. ఆ తదుపరి ఎవరి మనస్సులు ఎక్కడ గాయపడ్డాయో.. ఎవరి ఖుర్చీని ఎవరు కిందికి లాగాలనుకున్నారో.. ఎవరు రాజకీయ అంతర్గత పోరుకు ఎసరుపెట్టారో తెలియదు.. అయినప్పటికి చివరిక్షణంలో రెండోవ సారి మంత్రి ఈటల బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుండి ఎక్కడ మీదికి ఒక తీరు.. లోపల మరో తీరుతో మసులుతూ ఆ ఇద్దరిలో ఇన్‌సైండర్లు ప్రజలకు కనిపిస్తూనే వచ్చారు. కరోనా కష్టకాలంలో ఈటల పనితీరు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రజలు ఆయనను కొనియాడారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది. ఆ తదుపరి ఏం జరిగిందో.. అక్కడి నుండి ఆయన బయటకు ఎందుకు వచ్చాడో... ఎందుకు ఎదురుతిరిగాడో... ఎందుకు బిజెపిలో చేరాడో.. ఎందుకు ఎదరించాడో.. తెలియదు కానీ, ఉప ఎన్నికల్లో గెలుపొందాడు. అసలు ప్రజాసంగ్రామం ఇక్కడ ప్రారంభమైంది. ఈటల రాజేందర్ మొఖం అసెంబ్లీలో చూడను అని, సిఎం కేసిఆర్ అన్నట్లుగా మీడియాలలో ప్రచారం జరిగింది. నేను అన్యాయాలను, అక్రమాలను.. ప్రశ్నించిన పాపానికి మెడలు పట్టి గెంటివేసాడని, ఆ రాజకీయ నియంతను, 2023 ఎన్నికలలో ఆయన ప్రభుత్వాన్ని బొందపెట్టాలని ఈటల రాజేందర్ చాణక్య శపథాలు చేసాడు. ఈటల రాజేందర్‌ను





హుజురాబాద్ గడ్డనుండి బయటకు గెంటివేయాలన్న ఆలోచనతో కేసిఆర్ హుజురాబాద్‌లో పాడి అనే పాశుపతాస్త్రాన్ని ప్రయోగించి, రాజకీయాల నుండి కనుమరుగు చేయాలని ఈటల రాజేందర్‌కు కేసిఆర్ ప్రగతిభవన్ నుండి వేసిన స్కెచ్ సఫలికృతం కావడానికి రాజకీయంగా ఎన్నో పావులు కదిపారు. కేసిఆర్‌ను గద్దె దించడానికి కేసిఆర్ పాలనను అవినీతి పాలన అని, దుర్మార్గపు పాలనని, రాసిరంపన పెట్టిన ఈటల రాజేందర్‌కు 8సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి, పాలన సాగించినప్పుడు ఆనాడు అవినీతి కనవడలేదా...? ఆనాడు నియంతపాలన కనిపించలేదా...? కాళేశ్వరం నిర్మాణంలో వేలాది కోట్ల రూపాయలు దోచుకున్నారన్న ఈటలకు కేసిఆర్ తన బస్సులో ఈటల కుటుంబాన్ని ఎక్కించుకుని, కాళేశ్వరానికి తీసుకెళ్లినప్పుడు అక్కడి నిర్మాణం పనులు చూపించన నాడు. అవినీతి ఛాయలు కనిపించలేదా..? అంటూ ప్రజలు ప్రశ్నోపత్రులు వేసుకున్నారు. ఈ తరుణంలో రాజకీయ గురువైన కేసిఆర్‌ను రాజకీయంగా బొందపెట్టాలని ఈటల రాజేందర్ బిజెపి కేంద్ర అధిష్టానాన్ని మెప్పించి, ఒప్పించి, ఇటు హుజురాబాద్‌లోను, అటు గజ్వేల్‌లోను పోటి చేసి, కేసిఆర్‌ను గద్దె దించుతానని రెండుచోట్ల ఈటల రాజేందర్ పోటికి దిగారు. ఈటల రాజేందర్‌ను హుజురాబాద్ గడ్డ నుండి పక్కకు తప్పించడానికి కేసిఆర్ ధీటైన వ్యక్తి పాడి కౌశిక్‌రెడ్డిని పాశుపతాస్త్రంగా ఉపయోగించుకున్నాడు. ఈటల రాజేందర్ తనకు తానుగా అతిగా ఊహించుకోని, రెండు చోట్ల గెలుపొంది, హుజురాబాద్‌లో రాజీనామా చేసి, గజ్వేల్ నుండి హైద్రాబాద్ దిశగా అడుగులు వేయడానికి ఎసుకున్న రాజకీయ ప్రణాళికలను ఇక్కడ హుజురాబాద్ ప్రజలు, అక్కడ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ఈటల రాజేందర్ తలరాతను 2023 చరిత్రగా లిఖించారు. దీనితో ఈటల రాజకీయంగా పదవిచితుడై ఇంటిమొఖం పట్టాడు. సిఎం కేసిఆర్ రాచరిక పరిపాలనను ప్రజలు వ్యతిరేకిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మార్పు కోరుకోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను రాష్ట్ర ప్రజలు చరిత్రను తిరగరాయడంతో ఎట్టకేలకు ఈ ఇద్దరి నేతల పరిస్పర ప్రతికారం తీరిపోయింది. దీనితో కేసిఆర్ మాజీ ముఖ్యమంత్రిగా మిగిలిపోగా, ఈటల రాజేందర్ మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోయారని, హుజురాబాద్, గజ్వేల్ నియోజకవర్గాలలో ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా కేసిఆర్, ఈటల రాజేందర్‌లు చరిత్రలో గుర్తుంచుకోవల్సింది ఒకటే.. ఏ వ్యవస్థలోనైన ప్రజలే చరిత్రను.. సృష్టిస్తారు.. కానీ పాలకులు కాదు.. ప్రజలే ప్రపంచ చరిత్ర నిర్మాతలుగా మిగిలిపోతారు.

## ట్రస్మా జగిత్యాల శాఖ ఎమ్మెల్యేకు సన్మానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పట్టణ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ట్రస్మా సభ్యులు ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన ట్రస్మా కార్యవర్గ సభ్యులు.ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు యాద రామకృష్ణ, కార్యదర్శి అనుమల్ల శ్యామ్,ట్రేజరర్ జీవన్‌రెడ్డి, కరెస్పాండెంట్‌లు క్యాతం గంగారెడ్డి,కంది కైలాసం, రాజేంధర్, మనోహర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, మొహమ్మద్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబుకు మంత్రి పదవి దక్కడంతో రామగిరి లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**రామగిరి-ప్రభాతవార్త :** ప్రగతి భవన్ గోడలు బద్దలు కొట్టి ప్రజా భవన్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి,ఆర్థికశాఖ మంత్రిగా దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా రామగిరి మండలం లోని కాంగ్రెస్ నాయకులు సెంటినరీ కాలనీలో బాణసంచా కాల్చి మార్కెట్ కాంప్లెక్స్ లో స్వీట్లు పంపిణీ చేశారు.అలాగే రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా తెలంగాణను అమరవీరుల ఆశయ స్ఫూర్తితో నడిపించాలని వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణిలో చుక్క గుర్తు గుర్తింపు సంఘంగా గెలవడం పక్కా

### - ఆర్జీ I సివిల్ డిపార్ట్‌మెంట్ గేట్ మీటింగ్‌లో ఎఐటియుసి నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో ఏడవసారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో చుక్క గుర్తు ఈసారి రావడం పక్కా అని, ఎఐటియుసి గెలుపు కార్మిక వర్గం గెలుపు అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం అన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కార్మికులకు, ఉద్యోగులకు తమ సమస్యలను పరిష్కరించబడాలంటే, ఉద్యమాలు నిర్మించబడాలంటే డిసెంబర్ 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో చుక్క (నక్షత్రం) గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా సింగరేణిలో అధికార పార్టీ అండతో ఎన్నికైన టిబిజికెఎస్ అవినీతి, అరాచకానికి చిరునామాగా మారిందని వారు ఆరోపించారు. కార్మికులకు కనీసం మంచినీళ్ల కూడా అందించే విధంగా చేయలేకపోయిందని వారు విమర్శించారు. కేవలం సెంటిమెంట్‌తో కాలం గడిపిందని వారు విమర్శించారు. రాజకీయ రంగం వేరు, కార్మిక రంగం వేరని అన్నారు. అసలు సిసలు ట్రేడ్ యూనియన్‌గా బాధ్యత గల సంఘంగా, పోరాటాల చరిత్ర కలిగిన యూనియన్‌గా ఉన్న ఎఐటియుసిని ఏడవసారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు గండి ప్రసాద్, తానిరాజబాబు, ఆకునూరి శంకరయ్య, వొన్నాల లక్ష్మినారాయణ, జె.దేవయ్య, బొల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి లక్ష్మయ్య, బి.రామకృష్ణారెడ్డి, జనగామ రఘునాథ్ తదితరులున్నారు.



## సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్‌ను గెలిపించండి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బిఎంఎస్ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను గెలిపించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కోరారు. సింగరేణి ఆర్జీ 1 జిడికె ఓసిపి 5లో గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 7వ దఫా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ఈ నెల 27న జరుగనున్నాయని, కాగడా గుర్తుకు ఓటు వేసి తమ యూనియన్‌ను ఆశీర్వదించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమం, విద్య, వైద్య, ఆరోగ్య సొసైటీలో గౌరవంగా జీవన ప్రమాణాలు మెరుగు పడే విధంగా నిరంతరం పని చేస్తున్న బిఎంఎస్ కృషిని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి పరివాహక ప్రాంతం చుట్టూ తెలంగాణ ప్రాంతంఓల అపారమైన బొగ్గు నిల్వలున్నాయని, నూతన బొగ్గు గనుల ద్వారా ఉద్యోగ అవకాశాలు పెంచుకునే విధంగా తాము కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన 26వేల కోట్ల బకాయిలను ఇప్పిస్తామని, కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్‌మెంట్ చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు మాదాసి రవీందర్, ఆకుల హరిణ్, సిహెచ్ కెఎం రాజు, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పోరండ్ల వెంకటేశం, రాపోలు వజ్ర వేణు, ఎ.వెంకట్ రెడ్డి, జనగామ రవీరంద్, సల్వాజీ మనోహర్ తదితరులున్నారు.

## ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి రాజేశంగౌడ్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని నూతనంగా ప్రారంభించిన డా.జ్యోష్ణ,డా.రమేష్‌ల న్యూ లైఫ్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్,వారితో పాటు మాజీ ఎమ్మెల్యే షికారి విశ్వనాథం, మాజీమంత్రి సుద్దాల దేవయ్య,తెలంగాణ ముదిరాజ్ సంఘం స్టేట్ సెక్రెటరీ, మ్యాడబోయిని రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు గిరి నాగభూషణం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం గురువారం హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో చేసిన సందర్భంగా రేవంత్‌రెడ్డికి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం,టిపిసిసి సభ్యులు గిరి నాగభూషణం.

# వైభవోపేతంగా గోదావరి హారతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమం బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు గోదావరి తీరాన వైభవోపేతంగా నిర్వహించారు. గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహత్తర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ వాణి హాజరై మాట్లాడారు. సనాతన హిందూ ధర్మంలో భాగమైన మానవ మనుగడకు జీవనాధారమై సాక్షి భూతంగా నగదులు వెలుగొందుతున్నాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కొనసాగిన గోదావరి హారతి కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య ముందుగా పరమ శివుని పంచామృతాలతో దూప దీప నైవేధ్యం సమర్పించిన అనంతరం గోదావరి మాతకు మహిళలు, పసుపు, కుంకుమ గంధం, గాజులు, చీర, సారెలను నదీమ తల్లి ఒడిలోకి సమర్పించడం జరిగింది. అనంతరం మహిళల మంగళహారతుల గీతాలపన వేద మంత్రోచ్ఛరణలు పటిస్తుండగా, గోదావరి మాతకు కర్పూర హారతి దూప హారతిని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకట రమణ,



లెక్చరర్ మంథని శ్రీనివాస్, న్యాయవాది సీతకారి చంద్రశేఖర్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, గోదావరి హారతి ఉత్సవ సమితి ప్రతినిధులు గండె శ్రీ వీరేశం, తాటిబెల్లి వెంకన్న, తణుకు మంజుల, నగునూరు అంజలి, గజ్జల వెంకటేశ్వర్లు, గుండ మంజుల, భాగ్యలక్ష్మి, పద్మ, మాజీ జడ్పిటిసి రాజనర్సు, సరోజన, జన సాధికార సమితి ప్రతినిధి పరికిపండ్ల రాము, రాజనరేష్ శర్మ తదితరులున్నారు.




## పదవి విరమణ పొందిన హోంగార్డ్‌కు ఘనసన్మానం



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ కమిషనరేట్‌లోని హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ ఏ.రఘునాథ్ రెడ్డి (హెచ్‌జి నెంబర్ 507) గురువారం పదవి విరమణ పొందారు. విధుల పట్ల అంకిత భావంతో పోలీస్ శాఖకు సేవలందించి ఎటువంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ పొందినందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించి, పూల మాల వేసి, శాలువాతో సత్కరించారు. పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.5వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ(ఏఆర్) ప్రతాప్, రజనీకాంత్ (ఆర్ఐ, హోమ్ గార్డ్స్), ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉదయించే సూర్యుడు గెలిపిస్తే కోలిండియా ఒప్పందాలు అమలు చేయిస్తాం

*- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి*

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో ఉదయించే సూర్యుడు గుర్తుపై ఓటు వేసి సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపిస్తే కోలిండియా ఒప్పందాలు అమలు చేయిస్తామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ ఇంక్లయిన్, జిడికె 2ఎ ఇంక్లయిన్‌లో యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కోల్ ఇండియాలో జరిగిన బొగ్గు గని కార్మికుల ఒప్పందాలను సింగరేణి కార్మికులకు అమలు చేయించడంలో గెలిచిన కార్మిక సంఘాలన్ని విఫలం చెందాయని, సిఐటియును ఈ సారి గెలిపిస్తే కోల్ ఇండియా ఒప్పందాలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని, కోల్ ఇండియా వలే క్యాడర్ స్కీంలు, పెర్క్స్ అలవెన్సులపై ఇన్‌కంట్యాక్స్ కార్మికులకు తిరిగి చెల్లించడం, ప్రమోషన్ పాలసీలు తదితర అనేక రకాల సమస్యలపై సిఐటియు పూర్తి స్థాయిలో అవగాహనతో కార్మికులకు ఎలాంటి నష్టం లేకుండా మినిమం ప్రతి సంవత్సరానికి 80వేల రూపాయలు లాభదాయకరమైన అగ్రిమెంట్లను పూర్తి స్థాయిలో సింగరేణి సిఐటియు



గెలిస్తే తప్పకుండా అమలు చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మెండే శ్రీనివాస్, ఆసరి మహేష్, విజయ్, వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస రావు, ఎస్‌కె.గౌస్, సాయికిరణ్, సాగర్, రాజ్‌కుమార్, రవి తేజ, శివ రాంరెడ్డి, దుర్గప్రసాద్, బూరుగు రాములు, తిరుపతి రెడ్డి, రవి కుమార్ తదితరులున్నారు.

## ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు అభినందనీయం

*- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్*



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకముగా నిలిచిన పోలీస్ అధికారులు,సిబ్బంది పనితీరు అభినందనీయమని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన ఎన్నికలను విజయంగా నిర్వహించడంలో శ్రమించిన బిఎస్ఎఫ్ అధికారులను,జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు,సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఈ ఎన్నికల్లో పోలీసులు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం పనిచేయడం ద్వారా ఎన్నికల నిర్వహణ మరింత సులభయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు,భీమ్‌రావు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్ మామ,కౌన్సిలర్ వాణి తండ్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్‌కుమార్, రాధిక.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.33వ వార్డులో జగిత్యాల పట్టణ 33వ వార్డుకి చెందిన ఒజ్జెం మధుసుధన్ మరణించగా,30వ వార్డుకి చెందిన అయాన్ విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబ సభ్యులను,ముజాహిద్ పాట్వరి అన్న జావీద్ మరణించగా వారికుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మైనార్టీ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,పట్టణ ఉపాధ్యక్షులు దుమాల రాజ్‌కుమార్,ఒల్లెం మల్లేశం, గిరి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జగిత్యాల పావని కంటి హాస్పిటల్ ఆప్టికల్ షాప్ ప్రసాద్ అన్న తల్లి గట్టు రాజమణి గుండె



పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. వెంట జగిత్యాల పట్టణ వైశ్యసంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ తదితరులు ఉన్నారు.

## సీఎం ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లిన

# కాంగ్రెస్ నాయకులు

**పెగడపల్లి - ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు గోగూరి సతీష్ రెడ్డి, చాట్ల విజయ భాస్కర్, నాయకులు కడారి తిరుపతి, చెట్ల కిషన్, ప్రవీణ్ కుమార్, జీల రాకేష్ యాదవ్, శ్రీరాం అంజయ్య, బుర్ర తిరుపతి, అనీల్, అశోక్, వెంకన్న, ఐలైట్టి శంకరయ్య, చాట్ల ప్రశాంత్, శ్రీధర్ రావు, కొండ రామగౌడ్, వంశీధర్ రావు, మెతుకు విష్ణు తదితరులు ఉన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

*- జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పద్మ*



**చందుర్తి, ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షులు ముస్కు పద్మ మల్లారెడ్డి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి చేపట్టిన సంక్షేమ ప్రభుత్వ పథకాలు ప్రజలను ఎంత ఆకట్టుకున్నాయో అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పాలన అదేవిధంగా ఉంటుందని అన్నారు. పది సంవత్సరాల పాటు అధికారం లేకున్నా పార్టీ కార్యకర్తలు,క్రమశిక్షణతో ఉండటం అభినందనీయమని అన్నారు. వేములవాడ శాసన సభ సభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ గెలుపునకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అదనపు కలెక్టర్‌లను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ దివాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# జగిత్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**టపాసులు పేల్చి,స్వీట్ల పంపిణీ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడాన్ని హర్షిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా భవన్ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ, తహశీల్ చౌరస్తా వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో పాటు ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి, మం త్రులు ప్రమాణ స్వీకారం చేయ డంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,నాయకులు బండ శంకర్,మన్సూర్ అలీ,నక్క జీవన్,పులి రాము,మున్నా,బొల్లి శేఖర్,గుంటి జగదీశ్వర్, దుర్గయ్య, ద్యావర శ్రీనివాస్,చిట్ల అంజన్న, గౌతమ్‌రెడ్డి,మ్యాన మహేష్,నేహాల్,బీరం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని విహెచ్‌పి నగర అధ్యక్షులు అరుణ్‌కుమార్ అన్నారు. కార్తీకమాసం సందర్భంగా తేది 8 శుక్రవారం రోజున సాయంత్రం 5 గంటల నుండి జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్‌లో లక్ష దీపోత్సవం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఈ లక్ష దీపోత్సవంలో సనాతన సింధు సత్సంగ్ ట్రస్ట్ చైర్మన్ అండ్ గీతా విజన్ వ్యవస్థాపకులు ఉత్తరకాశీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి స్థిత ప్రజ్ఞా నంద సరస్వతి వారి సమక్షంలో కార్తీక మాస లక్ష దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడునని కావున మాతలు,హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష దీపోత్సవంలో దీపాలను వెలిగించాలని కోరారు. ముఖ్యవక్త విశ్వహిందూ పరిషత్ అఖిల భారత సహాయ కార్యదర్శి,భాగ్యనగర్ గుమ్మళ్ల సత్యంజి పాల్గొననున్నారని తెలిపారు.

## కిడ్నీలు పాడై ఆపదలో ఉన్న కుటుంబానికి చేయూత

**-భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి-జగిత్యాల**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మల్యాల మండలంలోని తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన దూల హన్మయ్య తన రెండు కిడ్నీలు పాడై పోయి అనారోగ్యంతో బాధపడుతున్నాడని అలాగే కన్నవారు పట్టించుకోవడంతో ఒక చిన్న కాళీ స్థలంలో కవర్‌లతో ఎండవాన నుండి రక్షణ కల్పించుకొని తన భార్యతో సహా నివసిస్తున్నాడని,వారు ఆర్థికంగా నిరుపేద కుటుంబం అని తినడానికి కూడా ఏమి లేని పరిస్థితుల్లో దిక్కు తోచకుండా వున్నాడని ఆ ఊరికి చెందిన మన సత్యసాయి సభ్యులు శ్రీ పాలకుర్తి లక్ష్మణ్ సత్యసాయి సంస్థ జగిత్యాల వారికి తెలిపారు. భగవానుని అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా సమితి,జగిత్యాల ఆధ్వర్యంలో భక్తులందరి సహకారంతో రూపాయలు 16,500/-లతో వారికి తక్షణ సహాయంగా వంటకి కావలిసిన,25 కెజిల బియ్యం,నిత్యావసర వంట సరుకులన్నీ అందించడం జరిగింది. అలాగే రక్షణగా టార్పాలిన్ కవర్లు,బ్లాంకెట్స్ ,చెద్దర్లు అందించడం జరిగింది. త్వరగా ఆ కుటుంబం కోలుకోని మంచి పరిస్థితులు కలగాలని,వారికి అలాగే సహకరించిన భక్తులందరికీ సత్యసాయి భగవానుని దివ్య అనుగ్రహ ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని అందరినీ ఇంట వెంట జంట కంట ఉండి కాపాడాలని మనసారా ప్రార్థిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేంధర్,చిటుమల్ల లక్ష్మినారాయణ,కోటగిరి మహేంధర్,అనంతుల అశోక్,పాలకుర్తి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## టిఎస్ సెట్ అర్హత సాధించిన రామకృష్ణ అధ్యాపకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడిన రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్షలలో రామకృష్ణ డిగ్రీ అండ్ పిజి కళాశాల చెందిన ముగ్గురు కామర్స్ అధ్యాపకులు జె.రాకేష్,ఆర్.వెంకటసాయి కృష్ణ,టి.రజిత అర్హత సాధించారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ఒకే కళాశాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు అర్హత సాధించడం గర్వకారణమని,అర్హత సాధించినటువంటి అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేంధర్,పిజి ప్రిన్సిపల్ వెంకట రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాలోని 327 యూనియన్ కార్యాలయం ఆవరణలో సంఘం



నాయకులు,సభ్యులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇన్‌టక్ సెక్రెటరీ రాంజీ నాయక్,ప్రెసిడెంట్ తిరుపతి,రజమల్లు,బాలు నాయక్,హరిప్రసాద్,వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల పక్షమైన ప్రభుత్వం ఏర్పడడం చాలా సంతోషకరం అన్నారు. కార్మికుల సమస్యల పోరాటాలకు ఫలితం ఈ ప్రభుత్వంతో లభిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. తదనంతరం బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు పొలాస ఆలయంలో కుంకుమార్చన

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో నేడు మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందని ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు లలితమాత దేవాలయంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేస్తారని స్వరూప వివరించారు. అలాగే ఉదయం 11 గంటలకు ఆలయంలో ప్రతిష్టించిన 108 శ్రీ చక్రాలకు సుహాసినిలు కుంకుమ పూజలు చేస్తారని,అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం ఉంటుందని ఆమె చెప్పారు. భగవత్ బంధవులందరు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని స్వరూప కోరారు.

.

**జగిత్యాల వార్త**

## టిఆర్‌టిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా శాఖ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా తుంగూరి సురేష్,ప్రధాన కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్‌గౌడ్‌లు ఎన్నికైనారు. వీరితో పాటు తూడూరి సతీష్‌గౌడ్,గజబీంకార్ గోవర్ధన్,బొల్లె చిన్నయ్య,నాయిని విజయానందరావు,భీమ పవన్‌కుమార్,జంగ గంగాధర్,బేతి సాయికృష్ణ, దాసరి భీమన్న తదితర 20 మంది రాష్ట్ర కౌన్సిలర్లుగా,20 మంది జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్,ఎన్నికల అధికారిగా నిజామాబాద్ జిల్లా బాధ్యులు చౌడారు రాంప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా కటకం రమేష్ మాట్లాడుతూ నూతనంగా రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ,ఉపాధ్యాయి లోకానికి మీ సంపూర్ణ మద్దతు కావాలని కోరారు. పాఠశాల విద్యకు బడ్జెట్లో 15 శాతం కేటాయించాలని,పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ,స్థానిక సంస్థల పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా,రాష్ట్ర బాధ్యులు,మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడంపై సంబరాలు

ఎలిగేడు, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గురువారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో సచివాలయానికి అడుగు పెట్టినందుకు కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు పేల్చి స్వీట్లను పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, ఎలిగేడు లాలపల్లె సర్పంచులు సింధుజ, సింగిరెడ్డి ఎల్లవ్వ, ఉప సర్పంచ్ కె. వెంకటేశ్వర్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు అమ్ముల శ్రీనివాస్, చింతకుంట మనోహార్ రావు, న్యాతరి సంపత్, శ్రీకాంత్, క్రాంతి కుమార్, భూమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ తిరుమల రెడ్డి, అమ్ముల రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దేవునిపల్లి జాతర హుండీ ఆదాయం రూ.15,52,935

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పరిధి దేవునిపల్లి గ్రామంలోని దేవునిపల్లి లక్ష్మీనర్సింహ స్వామి జాతర సందర్భంగా హుండీ ఆదాయం 15,52,935 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టికెట్ల ద్వారా 2,17,684 రూపాయలు, వేలం ద్వారా 6,78,750 రూపాయలు, హుండీల ద్వారా 6,56,501 రూపాయలు, మొత్తం 15,52,935 రూపాయల ఆదాయం, అదేవిధంగా 300 మిల్లీ గ్రాము మిశ్రమ బంగారం, 310 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు తెలిపారు. నవంబర్ 24వ తేదీన మొదలు కొని డిసెంబర్ 3 వరకు 11 రోజుల పాటు జరిగిన ఈ మహాజాతరలో తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వచ్చినట్లు తెలిపారు. ఆదాయ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో శంకర్, చైర్మన్ రావిశెట్టి కొమురయ్య, ధర్మకర్తలు తిరుపతి, గుర్రం సుజాత, సర్పంచ్ రావిశెట్టి కిషన్, ఎంపిటిసి పందిల్ల లక్ష్మణ్, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎఐటియుసిని అధిక మెజారిటీతో గెలిపించాలి

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కార్మికుల వెన్నంటే ఉండే ఎఐటియుసి యూనియన్‌ను అందరూ ఆదరించి గుర్తింపు సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో నూతన ఓపెన్ కాస్టులలో ఓబితోపాటు బొగ్గు తీసే పనులలో కాంట్రాక్టు కార్మికులను వాడటాన్ని తప్పుపడుతూ, పర్మినెంట్ కార్మికులతో బొగ్గు తీసేలా కృషి చేస్తామని, క్లరికల్, మైనింగ్, ట్రేడ్స్ మెన్‌లకు మెరుగైన క్యాడర్ స్కీం ఏర్పాటు చేయిస్తామని, కంపెనీ స్కూల్స్‌లలో సిబిఎస్ఇ సిస్టం అమలు చేయించి, మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, బి.అన్నారావు, ఎస్.కిరణ్‌కుమార్, సిహెచ్.మహేందర్ తదితరులున్నారు.

## అయ్యప్ప విరిని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి పావని

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూసాల మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి పద్మ మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీమణి పావని ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వాముల విరిని, నిత్యాన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పండితుడు రమేష్ శర్మ, ఎమ్మెల్యే సతీమని పావనిచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు పావని అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మిట్టపల్లి మురళీ, మాటేటి శ్రీనివాస్, కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య, ముస్తాల రవీందర్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసిని ఆదరించి, ఆశీర్వదించాలి

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో ఈ సారి జరుగనున్న గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని ఆదరించి, ఆశీర్వదించాలని యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో ఆర్జీ 2 ఏరియా ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల వెన్నంటే ఉండి, నిత్యం కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం పని చేసే ఏకైక సంఘం ఐఎన్‌టియుసి అన్నారు. అనంతరం యూనియన్‌లో చేరిన కర్క మల్లయ్య, మేకల స్వామి, రాగిశెట్టి వెంకన్నతోపాటు యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, నాయకులు అక్బర్ అలీ, అక్రం, క్రిష్ణ, సంపత్ రెడ్డి, ప్రభాకర్, మార్కండేయ, సత్యనారాయణ, ఆకుల రాజయ్య తదితరులున్నారు.

## జీవితం జీవించటానికి ఆత్మహత్యలు వద్దు

**- సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



జీవితం జీవించడానికే ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామ పంచాయతీ ఆవరణలో ఆరోగ్య మిత్ర, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఏరుగొండ రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మహత్యలపై జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడుతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28 మందిని కాపాడి, అఖండమైన సంతృప్తితో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్నికల కష్టాలు వచ్చినా ఎదురిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, అరుణ, నారాయణ, బూర్ల ధనుంజయ్, పంచాయతీ సెక్రటరీ సతీష్, వార్డు మెంబర్లు కుమార్, తిరుపతి, కనకయ్యలతోపాటు కిషన్, రాములు, అనిల్, నాగమణి, శుభ, భాస్కర్, రంగయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణా రావు భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస పార్టీ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సెలర్ బూతగడ్డ సంపత్, ఈర్ల స్వరూప, టి.సుభాష్ రావు, కొమరిశెట్టి శ్రీకాంత్, సర్వర్ పాషా, కొలిపాక శోభ, సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, బొడ్డుపల్లి తిరుపతి, నదీమ్, గులాం ఖాజా పాషా, కీర్తి రాజయ్య, గజ్జల కనకయ్య, బీమజ్ సురేందర్, బొంకూరి నర్సయ్య, గుడికందుల శ్రీనివాస్, గంగుల వెంకటేశం తదితరులున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ లయన్ పూదరి దత్తా గౌడ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్‌లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే సహకారంతో ప్రతి గురువారం అత్యాధునిక పరికరలతో ఉచితంగా కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, కంటిలో శుక్లాలు ఉన్న వారికి ఉచిత కంటి శస్రస్త చికిత్సలు, రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్‌లో వైస్ చైర్మన్ లయన్స్ చిదురు సురేష్ సహకారంతో నిర్వహిస్తున్నామని, వారికి ఉచిత రవాణా, భోజన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 478 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా శ్రీధర్‌బాబు

మంథని-ప్రభాతవార్త



ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఐదవ సారి ఎన్నికైన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖను కేటాయించారు. గురువారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో భాగంగా సీనియర్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ప్రతిష్టాత్మకమైన ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారు. కీలకమైన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖను శ్రీధర్‌బాబు కు కేటాయించడం పట్ల పలువూరు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖను కేటాయించడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కరీంనగర్ జిల్లా నుండి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం దక్కుతోందని వార్త పత్రిక ముందే తెలిపిన విషయం తెలిసిందే.

# రేవంత్‌రెడ్డిని కలిసిన జువ్వాడి



**కోరుట్ల, ప్రభాతవార్త:** తొమ్మిదిన్నర సంవత్సరాల కేసీఆర్ అసమర్థ పాలన నుండి విముక్తి లభించడం యావత్ తెలంగాణ జాతికి ఒక గొప్ప దినంగా వర్ణిస్తున్నామని కోరుట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులు కేసీఆర్ పాలన అనేది అన్ని వర్గాల ప్రజలకు శాపంలా తయారైందని, యావత్ తెలంగాణ జాతి ఆశీర్వాదంతో, దేశం కోసం గాంధీ నెహ్రూ కుటుంబాలు చేసిన త్యాగాలకు వారసత్వమైన తెలంగాణ తల్లి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మద్దతుతో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన ఎనుమల రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ నూతన ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండల కాంగ్రెస్ నేతలు గురువారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ముందుగా హైదరాబాద్‌లోని ఎల్లా హోటల్లో ఉన్న రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు చలిగంటి సంపత్, మండల నాయకులు మర్రి ఓదెలు, ముక్కెర సతీష్, మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా యాదగిరి



**మానకొండూర్, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా మండల పరిధిలోని కొండపల్కల గ్రామానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాతరాజు యాదగిరిని నియమించినట్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. శాతరాజు యాదగిరి గతంలో మండల అధ్యక్షుడిగా, జిల్లా నాయకుడిగా బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం చేస్తున్న సేవలను గుర్తించి నూతన బాధ్యతలు అప్పగించినట్లు జివిఆర్ తెలిపారు. నాపై నమ్మకంతో నూతన బాధ్యతలను అప్పగించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావుకు శాతరాజు యాదగిరి కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ముంజంపల్లి సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ నెల్లి మురళి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం కిరణ్‌గౌడ్, నెల్లి శంకర్, దండబోయిన శేఖర్, కొత్తకొండ మహేష్, దండు రాములు, రుద్రారం అశోక్, పిండి సందీప్, కొట్టె రఘు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

గురువారం హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతి పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలురు) లో 103 విద్యార్థులకు, మహాత్మ జ్యోతి పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) లో 73 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) ఆయా ప్రిన్సిపల్స్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా బాలుర స్కూల్ ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య మాట్లాడుతూ తల్లి పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు కూడా బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మంచిగా స్థిరపడి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో బాలుర ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, బాలికల ప్రిన్సిపాల్ ప్రపుల్ల దేవి, టీచింగ్ సిబ్బంది, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పవన్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి ఎమ్మెల్యేను కలిసిన ఎసిపి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రస్తుతం పరకాలలో విధులు నిర్వహిస్తున్న ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ఎసిపి ఎదుల్ల కిషోర్ బుధవారం ధర్మ పురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను హైద రాబాద్‌లోని ఎల్లా హోట ల్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.



# పంటల సాగు పై రైతులకు అవగాహన

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఆబాది జమ్మికుంట రైతు వేదికలో హైదరాబాద్ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. పంటలకు ఆశించిన తెగులను పరిశీలించి ఏరూరు పురుగుల మందులు ఎంత మోతాదులో వినియోగించాలో వివరించారు. గ్రామంలోనే ఉంటూ గ్రామాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ కార్యాలయాలు పంట వేసే విధానాలు గుర్తించి పిఆర్ఏ ద్వారా ఒక చెట్టు ఆకారంలో ఒక పటం వేసి గ్రామంలోని రైతులకు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ లక్ష్మణ్, మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సుమేరా, ఎండి. సానియా, ఎన్, దివ్య, ఎన్, అక్షయ, ఎన్. శివాని, డి. మేఘన, ఎన్, ప్రవళిక, రైతులు, ఆబాది పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా
# శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### - వైభవంగా మహంకాళి బోనాలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** శ్రీ మహంకాళి మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో కన్నుల పండువగా సాగింది. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం పురస్కరించుకుని వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో ఆవాహిత దేవతాపూజ, యంత్రస్థాపనము, విగ్రహప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ దిగ్బలి, పూర్ణహుతి, మహా కుంభాభిషేకం, కలశసమ్మార్జనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు ఇంటింటా బోనాల తీసి బోనాల ఊరేగింపుతో తరలివెళ్లి అమ్మవారికి సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి మంగళహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటి నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# మంత్రి పొన్నంను సన్మానించిన ఎమ్మెల్యే ఆది



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి కేబినేట్లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్‌ను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సన్మానించారు. శాలువాతో సత్కరించి, పొన్నంకు శుభాకాంక్షలు తెలిపారు.

# దేశీ కోర్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దేశీ (డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్) ప్రవేశాల కోసం, అలాగే దేవీ తరగతులు నిర్వహించడానికి ఫెసిలిటేటర్ కోసం దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ద్వారా దేశీలో 80 సీట్లకు గాను ప్రవేశాల కోసం ఆసక్తి, అర్హత గల వారు దరఖాస్తులు సమర్పించాలని, జిల్లాలోని ఎరువు విక్రయ, క్రిమి సంహారక లైసెన్స్, 10వ తరగతి విద్యార్హత కలిగి ఉన్న డీలర్లు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కోర్సులో భాగంగా 48 తరగతులు ప్రతి ఆదివారం నిర్వహించబడుతాయని తెలిపారు. జిల్లాలోరెండు దేశీ బ్యాచ్‌లు ఏక కాలంలో నిర్వహించడానికి ఇద్దరు సమన్వయకర్తల (ఫెసిలిటేటర్) కోసం దరఖాస్తులు సమర్పించాలని, ఫెసిలిటేటర్ కోసం దరఖాస్తు దారులు వ్యవసాయ డిగ్రీ లేదా పీజ పూర్తి చేసి 5 సంవత్సరాలు వ్యవసాయానికి సంబంధించిన రంగంలో పని చేసిన అనుభవం కలిగి ఉండాలని, లేదా వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ విశ్వ విద్యాలయంలో 20 సంవత్సరాలు పని చేసిన అనుభవం కలిగి ఉండాలని, మిగతా పూర్తి వివరాల కోసం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ పెద్దపల్లిజిల్లా కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తులను ప్రభుత్వ పని దినాలలో ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మ జిల్లా ఎల్ కార్యాలయం రూమ్ నెంబర్ 220 మొదటి అంతస్తు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ఈ నెల 16న సాయంత్రం 5గంటల లోపు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయగా, ఇట్టి కార్యక్రమానికి చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ మాజీ సర్పంచ్ ఎనగంటి శంకర్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాండే సత్తయ్య, లాండే తిరుపతి, గెంట్యాల తిరుపతి, ప్రణయ్, లింగయ్య ఉన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ వైపు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల చూపు

చందుర్తి, ప్రభాతవార్త.

రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వైపు బిఆర్ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చూస్తున్నారు. ఇప్పటి వరకు అధికార పార్టీలో ఉన్న సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని నిశ్చయించుకున్నట్లు తెలిసింది. మండలంలోని నలుగురు సర్పంచ్‌లు, కొంత మంది ఎంపిట సిలు, ఇతర ప్రజాప్రినిధులు బిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపొందడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ మారేందుకు ప్రజాప్రతినిధులు సిద్ధమయ్యారు.

## కాంగ్రెస్ క్యాడర్‌లో నయా జోష్

చందుర్తి, ప్రభాతవార్త.

పది సంవత్సరాల పాటు అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంతో పార్టీ క్యాడర్‌లో నయా జోష్ నెలకొంది. పది సంవత్సరాలు అధికారం లేకపోవడంతో గ్రామాల్లో ప్రతిపక్ష హోదాలో అవమానాలు, అపకీర్తిని ఎదుర్కొని ఇబ్బందులు పడ్డ క్యాడర్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆనందంలో మునిగిపోయారు. రాష్ట్రంలో అధికారంతోపాటు వేములవాడ ఎమ్మెల్యేగా కూడా ఆది శ్రీనివాస్ గెలుపొందడంతో కార్యకర్తల ఆనందానికి అంతు లేకుండా పోయింది. ఏది ఏమైనా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందోత్సవంలో ముగినిపోయారు. గతంలో అధికారంలో లేకున్నా సైతం పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతంతోపాటు ఆది శ్రీనివాస్ విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు.

## నేడు 3 గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం కొండగట్టు విద్యుత్ సబ్ స్టేషన్ లో శుక్రవారం రోజు మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున కొండగట్టు పరిధిలోని కొండగట్టు, సర్వాపూర్, బలవంతపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని రామన్నపేట విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. దీని వలన ఆయా గ్రామాలలో ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామస్థుల ఆనందోత్సాహాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిగా కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా మంత్రి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వంత గ్రామమైన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో గ్రమస్థులు ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. ప్రమాణ స్వీకారం కాగానే గ్రామంలోని ప్రధాన కూడలిలో యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బొడిగె స్వామి మరియు ఇతర నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచాలను కాల్చి మిఠాయిలను పంచి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నేతల స్వీట్ల పంపిణి సంబరాలు

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు స్వీట్ల పంపిణి చేసి టపాకాయలు కాల్చి మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశరాజ్‌పల్లి సర్పంచ్ కోల రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపిపి పూరేళ్లగోపాల్, సీనియర్ నాయకులు జెట్టిపల్లి వీరయ్య, ఆసిఫ్ బాపురాజు, జక్కుల బాబు, కర్ణం శ్రీనివాస్, తోట రవి,లక్ష్మణ్, కొత్తూరి పోచయ్య, లక్ష్మిరాజం, అరుణ్, నీలం చిన్నసల్లాఉద్దిన్, కటుకం మనీష్, అన

## రామగుండం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు







గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు గురువారం గోదావరిఖనితోపాటు నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సినీ ఆర్టిస్టు శివారెడ్డి కూడా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు




## వైభవంగా గంగామాత కళ్యాణం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని గంగామాత దేవాలయంలో గౌరీ శంకరుల కళ్యాణం గురువారం వైభవంగా జరిగింది. కాగా వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య ఉదయం గౌరీ శంకరులకు ఉదయం పూలాభిషేకం, హోమం నిర్వహించి గౌరీ శంకరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం పూర్ణహుతి జరిపి ఉత్సవ మూర్తులను ఉరేగింపు చేశారు. ఈమేరకు భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, గంగపుత్ర సంఘ నాయకులు, సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంపై కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మెట్‌పల్లి పట్టణంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు గురువారం బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు స్వీట్లు పంపిణీ చేశారు. కా ంగ్రెస్ నాయకులు మహేంధర్‌రెడ్డి, మాజీ ఎం పిపి నీలమ్మ, కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, పూదరి నర్సాగౌడ్, నాయకులు, కాం ్యకర్తలు ల్గొన్నారు.

## నిరుపేద ముస్లిం కుటుంబానికి చేయూతగా బిజెపి నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన అబిబ్‌ఖాన్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా గత కొన్ని రోజుల క్రితం అబీబ్‌ఖాన్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఈనెల 05న మృతి చెందగా స్పందించిన బిజెపి నాయకులు నిరుపేద కుటుంబమైన అబిబ్‌ఖాన్ కుటుంబానికి రూ.5వేలను గురువారం ఆర్థిక సాయం అందించి చేయూతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో దివ్యాంగుల విభాగం నాయకుడు అట్ల రాము ఆధ్వర్యంలో నూతనంగా సిఎం బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ లపై మొదటి సంతకం చేసిన రేవంత్ రెడ్డి రెండవ సంతకం దివ్యాంగురాలు అయిన రజనికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నట్లు సంతకం చేయడం చాలా సంతోషకరమని, దీనివల్ల దివ్యాంగుల సమాజం గర్వించదగ్గ రోజు అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు అట్లా రాముతో పాటు కొండయ్య, గంగయ్య, సంతోష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.